తణుకులో అభివృద్ధి పరవళ్లు

- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు రూ.2,460 కోట్ల ఖర్చు
- మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం
- సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు
- సేవే లక్ష్యంగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

తణుకు అర్బన్: వైఎస్సార్ సీపీ నాలుగున్నరేళ్ల పాలనలో తణుకు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడంతో పాటు అభివృద్ధిని ప్రజలకు చేరువ



తణుకులో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డు (ఫైల్)

చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారు. దీనిలో భాగంగా తణుకు నియోజకవర్గంలో రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

సంక్షేమం, అభివృద్ధి ఇలా..

నియోజకవర్గంలోని తణుకు మున్సిపాల్టీ, తణుకు, అత్తిలి, ఇరగవరం మండలాలకు సంబంధించి నాలుగేళ్ల జగనన్న ప్రభుత్వ హయాంలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి, సంక్షేమానికి గానూ రూ.2,460.57 కోట్లు ఖర్చు చేశారు. ఇందులో భాగంగా 19,145 పనులకు గానూ రూ.827 కోట్లు, సంక్షేమ పథకాల రూపంలో 2,68,089 మంది మహిళల బ్యాంకు ఖాతాల్లో రూ.1,633 కోట్లు జమ చేశారు. ముఖ్యంగా మిగతా నియోజకవర్గం కంటే అధిక వనరులు, నిధులు సమకూర్చి తణుకు నియోజకవర్గాన్ని మంత్రి కారుమూరి ముందు వరుసలో నిలబెడుతున్నారు. అభివృద్ధిలో భాగంగా రహదారుల నిర్మాణాలు, సచివాలయ భవనాలు, ఆర్బీకే సెంటర్లు, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలు, జలజీవన్ మిషన్ తాగునీరు, నాడు నేడు పాఠశాల భవనాలు వంటి నిర్మాణాలు చేయించారు.

కారుమూరి సేవా సమితి ద్వారా సేవలు

పేదవర్గాలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో పేదలకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ అందరికంటే ముందుగానే వెళ్లి ఆర్థికసాయం అందిస్తుంటారు కారుమూరి. వేసవిలో నియోజకవర్గమంతా మజ్జిగ చలివేంద్రాలు, ప్రమాదాల్లో గాయపడ్డ వలంటీర్లు, జర్నలిస్టులకు, ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాల్లో ఇబ్బందులు పడ్డ వారికి ఆర్థికసాయం, క్రీడాకారులకు క్రికెట్, వాలీబాల్ తదితర కిట్‌లు, దివ్యాంగులకు బ్యాటరీ మోటార్ వాహనాలు, క్యాంపు కార్యాలయానికి వచ్చి మాకిది లేదని బాధపడ్డవారికి సాయాన్ని కారుమూరి సేవా సమితి ద్వారా అందిస్తూ లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కోవిడ్ సమయంలో ద్విచక్ర వాహనంపైనే నియోజకవర్గమంతా తిరుగుతూ ప్రజలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. బాలల్లో స్ఫూర్తిని రగిలించాలనే ఉద్దేశ్యంతో తణుకులో దండిమార్చ్ నమూనా విగ్రహాలు, దేశ నాయకులు, స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన వీరుల విగ్రహాలు ఏర్పాటు చేయించారు. రాజకీయాలకు అతీతంగా తణుకులో కమ్యూనిటీ హాళ్లు నిర్మించారు.

కారుమూరి రాజకీయ ప్రస్థానం

తణుకు మండలం అత్తిలి గ్రామంలో కారుమూరి రామకృష్ణ, సూర్యకాంతమ్మల కుమారుడైన మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చిన్న రైతు కుటుంబం నుంచి వ్యాపారంలోకి అడుగుపెట్టి 2006లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ద్వారకాతిరుమల నుంచి జెడ్పీటీసీ సభ్యుడిగా ఎన్నికై అదే సమయంలో జెడ్పీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. 2009 –14లో టీడీపీకి కంచుకోటగా పేరొందిన తణుకులో పెత్తందారీ వ్యవస్థను ఢీకొట్టి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కొలువులో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కొన్ని రాజకీయ పరిస్థితుల్లో భాగంగా ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రోత్సాహంతో వైఎస్సార్ సీపీ తరఫున 2014–18 సంవత్సరానికి గానూ దెందులూరులో పోటీచేసి ఓటమి చెందారు. అయితే 2019లో తిరిగి తణుకు నియోజకవర్గం నుంచి పోటీచేసి విజయదుందుభి మోగించారు.

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితో..



దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలులేని సంక్షేమం ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారు. ఆయన స్ఫూర్తితో తణుకు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేయగలిగాను. నియోజకవర్గంలో జగనన్న ప్రభుత్వం నాలుగేళ్ల కాలంలో సంక్షేమం, అభివృద్ధి కోసం ఇప్పటి వరకు రూ.2460.57 కోట్లు నిధులు ఖర్చు చేసింది. పేదలను ఆదుకోవాలనే సదుద్దేశ్యంతో కారుమూరి సేవా సమితిని ప్రారంభించి వైఎస్సార్ సీపీ శ్రేణుల ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాను.

– కారుమూరి వెంకట నాగేశ్వరరావు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి

స్వచ్ఛత దిశగా గూడెం

తాడేపల్లిగూడెం అర్బన్ : తాడేపల్లిగూడెం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్ తెలిపారు. స్వచ్ఛతా హీ లీగ్ సీజన్ 2.0 సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం కమిషనర్ శామ్యూల్ ఆధ్వర్యాన పట్టణంలోని అన్ని వార్డుల్లోనూ స్వచ్ఛ భారత్ నిర్వహించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తచెదారాన్ని తొలగించారు. తాడేపల్లిగూడెంను పరిశుభ్రంగా ఉంచేందుకు పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఇంటిలోని చెత్తను పారిశుధ్య సిబ్బందికి అందించాలని కోరారు. రోడ్లపై చెత్తను వేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు.





గుమ్మంపాడులో మంత్రి కారుమూరి పుట్టినరోజు వేడుకలు


గుమ్మంపాడు సీయోను లూథరన్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

అత్తిలి: రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకను గుమ్మంపాడు సియోను లూథరన్ దేవాలయంలో వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యాన ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాస్టర్లు, సంఘ పెద్దలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు మంత్రి కారుమూరికి ఘనస్వాగతం పలికారు. పాస్టర్‌లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మంత్రి కారుమూరి కేక్ కట్ చేయగా, పార్టీ నాయకులు, అభిమానులు అడ్వాన్స్‌గా శుభాకాంక్షలు తెలిపారు. సంఘ పెద్దలు మంత్రిని ఘనంగా సత్కరించారు. చర్చి వద్ద పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, సర్పంచ్ వేగేశ్న ధన సత్యనారాయణ రాజు, మాజీ సర్పంచ్ పెన్మెత్స రామరాజు, పార్టీ గ్రామ అధ్యక్షుడు నేలపాటి సుబ్బయ్య, ఎంపీటీసీ సభ్యుడు అద్దంకి శ్రీను, నాయకులు యాళ్ల సాధు సుందర్‌సింగ్, రావూరి వెంకన్నబాబు, సంజీవరావు, ఉన్నమట్ల శ్రీను, పెన్మెత్స రంగరాజు, కె.పెదకనకయ్య, పులిదిండి అశోక్, ప్యారీస్ పాస్టర్ అబ్రహాం, సంఘ పెద్దలు పాల్గొన్నారు.





తాడేపల్లిగూడెంను పరిశుభ్రంగా ఉంచుకుందాం

తాడేపల్లిగూడెం (టీఓసీ): మన తాడేపల్లిగూడెంను స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉంచుకుందామని మున్సిపల్ కమిషనర్, డాక్టర్ అనపర్తి శామ్యూల్, మాజీ వైస్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నాయకుడు కర్రి భాస్కరరావు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక 10, 12 వార్డులు పాతూరులో ఆదివారం ఉదయం శ్రమదానం చేశారు. భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆశయం మేరకు పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దుదామన్నారు. పారిశుధ్య కార్మికుల శ్రమను గుర్తించాలన్నారు. వార్డు ఇన్‌చార్జులు అడ్డాల నరసింహారావు, చామన సూర్యచంద్రరావు, రైతు నాయకుడు కర్రి సీతారామయ్య, మున్సిపల్ కార్యాలయ మేనేజర్ దివ్యకుమారి, శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలు వి.జోగేంద్రకుమార్, గోవాడ శ్రీనివాస్, పెనుగొండ ఆంజనేయులు, శానిటరీ వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, కన్వీనర్లు పాల్గొన్నారు.


































జన్మదిన శుభాకాంక్షలు




నిరంతరం ప్రజా సంక్షేమాన్ని కోరుకునే అత్తిలి ముద్దుబిడ్డ,
రాష్ట్ర ఆహార మరియు పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖామాత్యులు
గౌ॥ శ్రీ **కారుమూరి వెంకట నాగేశ్వరరావు** గారికి
మరియు వారి తనయుడు శ్రీ **కారుమూరి సునీల్** గారికి
మా హృదయపూర్వక **జన్మదిన శుభాకాంక్షలు.**

అత్తిలి మండల వైయస్.ఆర్.సి.పి నాయకులు - కార్యకర్తలు

బుద్ధరాతి భరణీ ప్రసాద్, AMC ఛైర్మన్ - అత్తిలి | **పైబోయిన సత్యనారాయణ** వై.యస్.ఆర్.సి.పి అత్తిలి మండల ప్రెసిడెంట్ | **మక్కా సూర్యనారాయణ** మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు - అత్తిలి | **ఎం.డి. హబీబుద్దీన్,** జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు

మద్దాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ - అత్తిలి | **పొల్నాటి చంద్రరావు,** అత్తిలి వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు | **కంకటాల సతీష్,** (అత్తిలి రోశయ్య) ద్వారకా తిరుమల దేవస్థానం మాజీ సభ్యులు | **గంటా విజేత-నాగరాజు** సర్పంచ్,అత్తిలి

రంభ సుజాత-సూరిబాబు ఎం.పి.టి.సి - బిసి సెల్ అధ్యక్షులు | కందుల సత్యనారాయణ - మాజీ ఎ.ఎం.సి ఛైర్మన్ - అత్తిలి | గారపాటి నాగరాజు - మండల బూత్ కన్వీనర్ | కాకర్ల విశాలక్ష్మి - వందు - మండల మహిళా అధ్యక్షురాలు | కోరుకొల్లు వెంకట్రావు - మండల ఎస్.సి సెల్ అధ్యక్షులు | బుడితి సుజన్ కుమార్ - సోషల్ మీడియా జిల్లా కో-ఆర్డినేటర్ | ఒమ్మి దుర్గా ప్రసాద్ - పట్టణ యువజన వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు

వెలగల అమ్మిరెడ్డి - జిల్లా వై.యస్.ఆర్.సి.పి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ | ఆకుల పండుస్వామి - మాజీ సర్పంచ్ - బల్లిపాడు | **సత్తి వెంకట శ్రీనివాసారెడ్డి(SVS)** ఆరవల్లి | **శింగంశెట్టి శ్రీనివాస్** సర్పంచ్ - ఉరదాళ్ళపాలెం | కురెళ్ళ ఉమామహేశ్వరరావు - వై.యస్.ఆర్.సి.పి నాయకులు | రంభ రాంబాబు - బి.సి నాయకులు

కాసగాని నారాయణ (అబ్బులు) - వై.యస్.ఆర్.సి.పి నాయకులు | యడ్లపల్లి మణికుమార్ - పంచాయితీ మెంబర్ | లోకం సత్యనారాయణ - పంచాయితీ మెంబర్ | కుక్కల వెంకటరమణ - ఎ.ఎం.సి డైరెక్టర్ | పైబోయిన శ్రీనివాస్ - బూత్ కమిటీ కన్వీనర్ | కూసంపూడి రామచంద్రరావు - పంచాయితీ మెంబర్ | ఆకుల చినబాబు - వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు | రావూరి సత్యనారాయణ (ఆర్.యస్)

మద్దాల రత్నకుమార్ | బండి సుబ్రహ్మణ్యం | యడ్లపల్లి శ్రీనివాస్ (కాకేంనాను) | దామిశెట్టి రామజగ్గయ్య (బాబు) | బండి వెంకిబాబు - వై.యస్.ఆర్.సి.పి నాయకులు | మద్దాల బాపిరాజు - వై.యస్.ఆర్.సి.పి నాయకులు | పోలినాటి పెద్దోడు - వై.యస్.ఆర్.సి.పి నాయకులు | దిరిశాల గంగాలక్ష్మి - నాగబాబు - పంచాయితీ మెంబర్

అనంతపల్లి రాజరాజేశ్వరి - పంచాయితీ మెంబర్ | భీమవరపు నాగేశ్వరరావు - వై.యస్.ఆర్.సి.పి నాయకులు | బుద్దాల సాంబ & బ్రదర్స్ - అపర్ణ హోటల్ | తీర్ధాల శ్రీనివాసరావు - వై.యస్.ఆర్.సి.పి నాయకులు | రాచపోతు రమణ ప్రసాద్ - వై.యస్.ఆర్.సి.పి నాయకులు | తీర్ధాల శ్రీనివాసరావు - హిమబిందు చికెన్ | షేక్ ఖాజావలి - మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు | గన్నపూడి సుబ్బారావు & సన్స్

చిటికెన ఏడుకొండలు - వై.యస్.ఆర్.సి.పి నాయకులు | జనపాల దుర్గారావు - వై.యస్.ఆర్.సి.పి నాయకులు | యదాటి కుమార్ - వై.యస్.ఆర్.సి.పి నాయకులు | మైపాల కోటేశ్వరరావు - విద్యాకమిటీ ఛైర్మన్ | మెర్ల నాని (డి.పి) | వేమన శ్రీను - కనకదుర్గ క్యాంటిన్ | యిర్రి సతీష్ - వినాయక క్లాత్ | మారిరెడ్డి వెంకటేశ్వరరావు (బుల్లబ్బు)

చిట్టాల రాంబాబు - వై.యస్.ఆర్.సి.పి నాయకులు | పైబోయిన బంగారు నాయుడు - వై.యస్.ఆర్.సి.పి నాయకులు | గొర్లి రాము - వై.యస్.ఆర్.సి.పి నాయకులు | తమ్మాబత్తుల రాము - వాణిజ్య విభాగం అధ్యక్షులు | పోతుల శ్రీనివాస్ | చిటికన వెంకట్రావు - వై.యస్.ఆర్.సి.పి నాయకులు | పులఖండం చక్రపాణి & బ్రదర్స్ - అత్తిలి | యడ్లపల్లి లచ్చన్న - అత్తిలి

కొత్తపల్లి సూరిబాబు - క్లాత్ షాపు | **తలారి బాబు** | నల్లూరి సత్తియ్య - వై.యస్.ఆర్.సి.పి నాయకులు | బుడంపాటి రమణ - బ్రాహ్మణ సంఘం | తాడిమేటి జయసూర్య - అత్తిలి | దాసరి శ్రీను - వై.యస్.ఆర్.సి.పి నాయకులు, అత్తిలి | మైపాల జోగారావు - వై.యస్.ఆర్.సి.పి నాయకులు, అత్తిలి | గాజుల వెంకటరత్నం - అత్తిలి

దండమూరి వెంకటేశ్వరరావు - అత్తిలి | మద్దంశెట్టి చంద్రశేఖర్ - బ్లూ బర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ - అత్తిలి | బందెల సూర్యచంద్రరావు - అత్తిలి | మండెల సూర్యనారాయణ - రిటైర్డ్ ప్రిన్సిపాల్ - అత్తిలి | దాస్యం రమణమూర్తి - ప్రిన్సిపాల్ | కాకర్ల సుబ్బయ్య - రత్తయ్య - అత్తిలి | ఆకుల చక్రధర్ - అత్తిలి | కొప్పిశెట్టి శ్రీను - అత్తిలి

బుద్దరాతి దొరబాబు - అత్తిలి | యడ్లపల్లి నాగులు - మెకానిక్ | కురెళ్ళ చిన్న సత్యం - వై.యస్.ఆర్.సి.పి నాయకులు | యర్రంశెట్టి వీరయ్య - వై.యస్.ఆర్.సి.పి నాయకులు | చొక్కాకుల కన్నా - 2వ వార్డు మెంబర్ - అత్తిలి | షేక్ అబ్దుల్ ఇమ్రాన్ - అత్తిలి | **నల్లమట్ల నాగన్న** శ్రీ శరవణ రెస్టారెంట్

హర్ష మెడికల్స్ - (వై.యస్.ఎన్), అత్తిలి | చిటికన అశోక్ - అత్తిలి | రాము స్వీట్స్ - ప్రొ॥ తలారి రాము | అగ్రహారపు రంగయ్య - ఎలక్ట్రికల్ | నల్లూరి శ్రీనివాస్ - అత్తిలి | **అంగిన సురేష్ - చింటు - రాజు** అత్తిలి మండల ఎం.టి.యు. కమిటి | జవ్వాది నాగభూషణం - లక్ష్మీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్

బొంతు దానయ్య - పంచాయితీ మెంబర్ | పెచ్చెట్టి రామకృష్ణ | చిట్టాల లక్ష్మీ నారాయణ - అత్తిలి | కేదరిశెట్టి వెంకట నారాయణమూర్తి | బందెల నాగరాజు - రైస్ వ్యాపారం - అత్తిలి | శ్రీ కనకదుర్గ ఆటో యూనియన్ - అత్తిలి | **శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం** కాపుల కళ్యాణ మండపం - అత్తిలి

సైపురెడ్డి మణికంఠ - సూర్య శ్రీ మొబైల్స్ | పోతుల సూర్య ప్రకాష్ - అత్తిలి | కొరిపల్లి పట్టాభి రామయ్య - కిరాణా | కాకర్ల సత్యనారాయణ - కూరగాయల వ్యాపారం | చనుమోలు వెంకటేశ్వరరావు - దుర్గా ఎలక్ట్రికల్స్ | బొంతు ఆంజనేయులు - సొసైటీ డైరెక్టర్ | జవ్వాది నాగభూషణం | కురెళ్ళ సత్యనారాయణ (సత్యం)

శనపతి దుర్గారావు, కాంట్రాక్టరు | నల్లూరి కలికిమూర్తి | కానుమిల్లి హరిబాబు | కానుమిల్లి ప్రసాద్ | జంగా ప్రభాకరరావు - శ్రీ వెంకటలక్ష్మీ ట్రేడర్స్ | కురెళ్ళ అయ్యప్ప | యడ్లపల్లి దుర్గారావు

లంకలపల్లి వెంకన్న - శ్రీ సుబ్రమణ్యేశ్వర ఫెర్టిలైజర్స్ | యడ్లపల్లి విష్ణు ప్రసాద్ - వెంకట సత్య ట్రేడర్స్ | శ్రీ లంకలపల్లి గణపతి - శ్రీరామ ఫెర్టిలైజర్స్ | ప్రగడ బాలు - అత్తిలి | బుద్దన శ్రీనివాసరావు & సన్స్ - అత్తిలి | దామిశెట్టి కలికిమూర్తి - లక్ష్మీ ట్రేడర్స్ | కోలా కాళీ కృష్ణభగవాన్ | తమ్మాబత్తుల రాము

బడేటి సత్యనారాయణ (బుజ్జి) | నరుకుల వీర రాఘవులు - అత్తిలి | సంకు బుజ్జి - అత్తిలి - పండ్ల వ్యాపారం | యిర్రి శివ - పండ్ల వ్యాపారం | నూకల వెంకన్నబాబు - పండ్ల వ్యాపారం | అంచూరి దానయ్య - పండ్ల వ్యాపారం | చనుమోలు కృష్ణ | జవ్వాది వెంకట స్వామి నాయుడు

బొర్రా శ్రీనివాసరావు & సన్స్ ఉరదాళ్ళపాలెం | **వెంకటేశ్వర మోడ్రన్ బాయిల్డ్ రైస్ మిల్** కొత్తపల్లి ప్రసాద్ - సూరిబాబు | **అన్నపూర్ణ రైస్ మిల్** మద్దాల సూర్య సత్యనారాయణ అండ్ సన్స్ | మధ్యవీధి రామాలయం - బొంతువారిపాలెం - అత్తిలి | యర్రంశెట్టి సూర్యకిరణ్

రజక సంఘము - అత్తిలి | ఆర్య వైశ్య యువజన సంఘం - అత్తిలి | శ్రీ రామ ఎంటర్‌ప్రైజస్ - రావూరి రమేష్ | ఆంధ్ర క్రికెట్ ఫెడరేషన్ అండ్ డిజేబుల్డ్ | శ్రీ వెంకటేశ్వర చిల్లర వర్తక సంఘం - అత్తిలి | విశ్వ బ్రాహ్మణ సంఘం - అత్తిలి | శ్రీ రామలింగేశ్వర కిరాణా స్టోర్స్ - అత్తిలి | శ్రీ రాజరాజేశ్వరి ఆటో యూనియన్ - అత్తిలి

ఇండియన్ డిజిటల్ స్కూల్ అత్తిలి - టి.పి గూడెం రోడ్ | శ్రీ దుర్గా భవాని ఆటో యూనియన్ - అత్తిలి | **అత్తిలి పి.ఎమ్.పి డాక్టర్స్** అత్తిలి మండలం పి.ఎమ్.పి యూనిట్ | హరి ప్రియా ఆటో మొబైల్స్ | తాటిపాక హనుమంతరావు - పవన్ సైకిల్ షాపు | అన్నపూర్ణ రెస్టారెంట్ - రావూరి ప్రసాద్

శ్రీ వెంకటసుబ్బలక్ష్మి ట్రేడర్స్ - ప్రొ॥ నమ్మిన సూర్యనారాయణ | **మాంటిస్సోరి డిజిటల్ స్కూల్** Director :- M.L.S.N. రెడ్డి - అత్తిలి | మానవత - అత్తిలి | అత్తిలి ఛాంబర్ ఆఫ్ కామర్స్ | మోటార్ సైకిల్స్ మెకానిక్ యూనియన్ | ముస్లిం సోదరులు - అత్తిలి | కురిణి వెంకట శ్రీనివాసరావు

అత్తిలి లయన్స్ క్లబ్ అత్తిలి | **బేతు గాంధీ** | వేగేశ్న ధన సత్యనారాయణ రాజు - సర్పంచ్ - గుమ్మంపాడు | రావూరి వెంకటేశ్వరావు - ఉప సర్పంచ్ - గుమ్మంపాడు | నేలపాటి సుబ్బయ్య - వై.యస్.ఆర్.సి.పి గ్రామ అధ్యక్షులు - గుమ్మంపాడు | ఉన్నమట్ల శ్రీను - పంచాయితీ మెంబర్ - గుమ్మంపాడు | పెచ్చెట్టి రాము - ఎ.ఎమ్.సి డైరెక్టర్ - గుమ్మంపాడు

అడ్డాల రమేష్ నాయుడు - గ్రామ ఉప సర్పంచ్ - వరిఘేడు | పంపన సత్యవతి - దుర్గారావు - సర్పంచ్ - వరిఘేడు | అనిశెట్టి త్రిమూర్తులు - ఎం.పి.టి.సి - వరిఘేడు | గూన సర్రయ్య నాయుడు - సొసైటీ అధ్యక్షులు - వరిఘేడు | అడ్డాల అయ్యప్ప - సచివాలయం కన్వీనర్ - వరిఘేడు | కటికి రెడ్డి రాజు - సచివాలయం కన్వీనర్ - వరిఘేడు | గూన మార్కండేయులు - వై.యస్.ఆర్.సి.పి నాయకులు - వరిఘేడు | గూన కృష్ణ - వై.యస్.ఆర్.సి.పి నాయకులు - వరిఘేడు

జేనుల నాగేశ్వరరావు - వై.యస్.ఆర్.సి.పి నాయకులు - వరిఘేడు | కొల్లూరి కొండయ్య - వై.యస్.ఆర్.సి.పి నాయకులు - వరిఘేడు | పంపన సత్యనారాయణ - వైయస్ఆర్‌సిపి మండల యూత్ కమిటీ అధ్యక్షులు - తిరుపతిపురం | వడ్డి రామచంద్రరావు - వైయస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు - తిరుపతిపురం | నిల్లా బాల వీరయ్య - మాజీ డి.సి.ఎమ్.ఎస్. డైరెక్టర్ - తిరుపతిపురం | కంకిపాటి రత్నరాజు - వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు - తిరుపతిపురం | కొండమంచిలి దొరబాబు - వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు - తిరుపతిపురం | గుబ్బల ఆంజనేయులు - సొసైటీ అధ్యక్షులు - బల్లిపాడు

తోట వెంకటేశ్వరరావు - మదన గోపాల దేవస్థానం ఛైర్మన్ - బల్లిపాడు | ఆకుల నాగేశ్వరరావు - వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు - బల్లిపాడు | వడ్డి నాగేశ్వరరావు - కాంట్రాక్టర్ - బల్లిపాడు | ఆకుల మురళీకృష్ణ - విద్యా కమిటీ ఛైర్మన్ - బల్లిపాడు | వైయస్ఆర్‌సిపి గ్రామ ఎస్.సి - బిసి నాయకులు - బల్లిపాడు | గుండుమోగుల శ్రీనివాస్ - ఎమ్.పి.టి.సి ఉరదాళ్ళపాలెం | దాసిరెడ్డి భగవాన్ - వైయస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు - ఉరదాళ్ళపాలెం | తానుకొండ దయామణి - దావీద్ - సర్పంచ్ - పాలూరు

శిరకడం రామలింగ విష్ణుమూర్తి - ఎమ్.పి.టి.సి - పాలూరు | రాపేటి వెంకట సింహాచలం - ఉపసర్పంచ్ - పాలూరు | **తానుకొండ దావీద్** | వై.యస్.ఆర్.సి.పి గ్రామ కమిటీ - పాలూరు | గుత్తి సూర్యనారాయణ - వైయస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు - పాలూరు | కునాధరాజు శ్రీహరిరాజు - సొసైటీ ప్రెసిడెంట్ - కొమ్మర | మన్యం దానారావు - ఉపసర్పంచ్ - కొమ్మర | మంతెన రామచంద్రరాజు - కొమ్మర

గుడిమెట్ల ధనలక్ష్మి - సత్తిరెడ్డి - ఎమ్.పి.టి.సి - కొమ్మర | సత్తి సుబ్బిరెడ్డి - ఎ.ఎమ్.సి డైరెక్టర్ - కొమ్మర | గుడిమెట్ల గణేష్‌రెడ్డి - వై.యస్.ఆర్.సి.పి గ్రామ అధ్యక్షులు - కొమ్మర | ద్వారంపూడి సుబ్బిరెడ్డి - కొమ్మర | వెలగాల సుదర్శన్ రెడ్డి - వైయస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు - కొమ్మర | గుడిమెట్ల రామకృష్ణారెడ్డి & సన్స్ - కొమ్మర | గంజి రామారావు - వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు - కొమ్మర | పండు మెల్ల కాంతామణి - సచివాలయం కన్వీనర్ - కొమ్మర

మంతెన వెంకట నారసత్య సీతా రామలింగరాజు - సర్పంచ్ - ఈడూరు | సుంకర నాగేశ్వరరావు - వైస్ ఎమ్.పి.పి - ఈడూరు | దారబత్తుల రామాంజనేయులు - వైయస్ఆర్‌సిపి గ్రామ అధ్యక్షులు - ఈడూరు | ముదండి రామరాజు - వైయస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు - ఈడూరు | పెన్మెత్స ప్రభాకర కోటిరాజు - శివాలయం దేవస్థానం ఛైర్మన్ - ఈడూరు | వైయస్ఆర్‌సిపి గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు - ఈడూరు | అడ్డాల భాను లలిత మహాలక్ష్మి - సర్పంచ్ - స్కిన్నెరపురం | తమ్మబత్తుల సత్యనారాయణ - వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ - స్కిన్నెరపురం

కుర్రాకుల లక్ష్మి - ఎమ్.పి.టి.సి - స్కిన్నెరపురం | అంచూరి సత్యనారాయణ - వైయస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు - స్కిన్నెరపురం | పెన్మెత్స భాస్కర వెంకటపతిరాజు - వైయస్ఆర్‌సిపి గ్రామ అధ్యక్షులు - కంచుమర్రు | పెన్మెత్స గణేష్ రామలింగరాజు - రామలింగేశ్వర దేవస్థానం ఛైర్మన్ - కంచుమర్రు | జంపన పాండు రంగరాజు - సచివాలయం కన్వీనర్ - కంచుమర్రు | ములగపాటి సూర్యనారాయణ రాజు - కంచుమర్రు | రాగిరెడ్డి రాజేంద్రప్రసాద్ - మాజీ ఎమ్.పి.టి.సి - మంచిలి | పసుపులేటి వెంకట సత్యనారాయణ - మాజీ సొసైటీ ప్రెసిడెంట్ - మంచిలి

చింతా రామయ్య - సర్పంచ్ - మంచిలి | గుత్తుల పద్మారావు - పుంతలో ముసలమ్మగుడి ఛైర్మన్ - మంచిలి | కర్రి శ్రీనివాసరెడ్డి - ఎమ్.పి.పి స్కూల్ ఛైర్మన్ - మంచిలి | ఉస్సె శ్యాంబాబు - మంచిలి | వేండ్ర రాంపండు - వైయస్ఆర్‌సిపి గ్రామ అధ్యక్షులు - మంచిలి | దారం శిరీష - చినబాబు - వైస్ ఎమ్.పి.పి - మంచిలి | వెలగల సత్తిపండు రెడ్డి - సొసైటీ ప్రెసిడెంట్ - మంచిలి | బొంతా యశోద - వై.యస్.ఆర్.సి.పి జిల్లా ఎగ్జిక్యూటివ్ - మంచిలి

శిరగాని నాగు భగవాన్ పూతరేకులు - మంచిలి | వెలగల సుస్మిత - గ్రామసర్పంచ్ - ఆరవల్లి | దొమ్మేటి రమ్య - శ్రీను - ఎమ్.పి.టి.సి - ఆరవల్లి | వెలగల సురేంద్రరెడ్డి - యూత్ నాయకులు - ఆరవల్లి | సత్తి రాజశేఖరరెడ్డి - మాజీ ఎ.ఎమ్.సి డైరెక్టర్ | నీతిపూడి విజయకుమారి - పంచాయితీ మెంబర్ - ఆరవల్లి | యోగివేమన ఉత్సవ కమిటీ - ఆరవల్లి

వైయస్ఆర్‌సిపి గ్రామ కమిటీ మండల గ్రామ ప్రజలు - ఆరవల్లి | **గుడిమెట్ల గంగాధర రెడ్డి** గ్యాస్ ఏజన్సీ - అత్తిలి | వట్టికూటి సూర్యనారాయణ - సొసైటీ అధ్యక్షులు - ఉనికిలి | వట్టికూటి అనంతలక్ష్మి - సర్పంచ్ - ఉనికిలి | ముదునూరి దుర్గాభవాని - ఎమ్.పి.టి.సి - ఉనికిలి | జక్కా సత్యవరప్రసాద్ - దేవస్థానం ఛైర్మన్ - ఉనికిలి | ఈదర సత్యనారాయణ - రామలింగేశ్వర దేవస్థానం ఛైర్మన్ - ఉనికిలి

మండా పుష్ప రామ నాగమణి - ఉపసర్పంచ్ - ఉనికిలి | పెన్మెత్స రామకృష్ణంరాజు S/o బుచ్చిరాజు - ఉమామహేశ్వర దేవస్థానం ఛైర్మన్ - ఉనికిలి | కడలి రాంప్రసాద్ - వై.యస్.ఆర్.సి.పి గ్రామ అధ్యక్షులు - దంతుపల్లి | బొడ్డేటి మురళీకృష్ణ - వైయస్ఆర్‌సిపి గ్రామ అధ్యక్షులు - లక్ష్మీనారాయణపురం | దొడ్డి వెంకటేశ్వరరావు - వైయస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు - లక్ష్మీనారాయణపురం | బొడ్డేటి వెంకట శివరామకృష్ణ - సచివాలయం కన్వీనర్ - లక్ష్మీనారాయణపురం | శీలబోయిన వెంకట ప్రసాద్ - సర్పంచ్ - దంతుపల్లి | కుక్కల శ్రీనివాస్ - దంతుపల్లి

మేకబోయిన శ్రీనివాస్ - సిటీ కేబుల్ - దంతుపల్లి | కడలి ఏడుకొండలు - సోషల్ మీడియా వై.యస్.ఆర్.సి.పి - దంతుపల్లి | గుత్తుల సత్యనారాయణ - దంతుపల్లి | తుంగా శ్రీను - దంతుపల్లి | కడలి భాను - దంతుపల్లి | యాళ్ళ హనోక్ - మండల సోషల్ మీడియా కన్వీనర్ - ఈడూరు | బింకం యెహోను - వైయస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు - ఈడూరు | తేలి సుందరరావు - మాజీ సర్పంచ్ - కంచుమర్రు న్యాయవాది

ఖండవల్లి రవికుమార్ - సచివాలయ కన్వీనర్ - ఉనికిలి | యాళ్ళ రమేష్ - ఎస్.సి మండల ప్రధాన కార్యదర్శి - ఉనికిలి | కోడెల జయరాజు - ఎస్.సి సెల్ మండల కార్యదర్శి - ఎ.ఓ.డి పురం | కొమ్మర రామారావు - సచివాలయం కన్వీనర్ - బల్లిపాడు | పొన్నమల్ల సంపదరావు - విద్యా కమిటీ ఛైర్మన్, ఉరదాళ్ళపాలెం | యిల్లూరి సంపదరావు - మండల ఎస్.సి నాయకులు | మురాల వంశీకృష్ణ - ఎస్.సి నాయకులు (చింటు) - ఆరవల్లి | యాళ్ళ నాగమణి M.A.L.L.B - స్వామి - సర్పంచ్ - కె.యస్. గట్టు

ఆర్.యు.భాస్కరరావు - కాంట్రాక్టర్ | సబ్బితి రాజేష్ - ఎస్.సి. నాయకులు - అత్తిలి | బండి వెంకటేశ్వరరావు - శ్రీనివాస క్లాత్ షోరూమ్ - అత్తిలి | నూకపెయ్య రామకృష్ణ - ఎస్.సి. సెల్ టౌన్ అధ్యక్షులు - అత్తిలి | యడ్లపల్లి గురు - నిమ్మన శ్రీనివాసరావు - అత్తిలి | సైపు సుబ్బయ్య - అత్తిలి | **అత్తిలి వై.యస్.ఆర్.సి.పి మండల కమిటి**

తాడేపల్లిగూడెం చేరుకున్న అరుణాచల యాత్రికులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఏపీఎస్‌ఆర్టీసీ అరుణాచల గిరి ప్రదక్షిణ ఆధ్యాత్మిక బస్సు యాత్ర ఆదివారం పట్టణానికి చేరింది. యాత్ర ముగించుకుని వచ్చిన ప్రయాణికులు యాత్ర విశేషాలను మీడియాకు వెల్లడించారు. ఎంతో సంతోషంగా, ఆధ్యాత్మిక అనుభూతిని పొందామని వారు చెప్పారు. డిపో మేనేజర్ యేలూరి సత్యనారాయణ మూర్తి, సిబ్బంది యాత్ర ముగించుకుని వచ్చిన వారికి స్వాగతం పలికారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక బస్సు యాత్రలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

పాఠశాలల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు

తణుకు టౌన్: స్వచ్ఛ హీ సేవా కార్యక్రమాలను తణుకు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఆదివారం ఉత్సాహంగా నిర్వహించారు. వెంకట్రాయపురంలో మండల పరిషత్ పాఠశాల, పైడిపర్రులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి పాఠశాల ఆవరణలను శుభ్రం చేయడం, పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించడం వంటివి చేపట్టారు. వెంకట్రాయపురం పాఠశాల ప్రదానోపాధ్యాయుడు పెదపాటి గోపాల కృష్ణ ప్రసాద్ విద్యార్థులకు పరిశుభ్రత ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని అమ్మాజీ, పేరెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా వృద్ధుల దినోత్సవం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో ఆదివారం అంతర్జాతీయ ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్ గరికపాటి సుబ్రహ్మణ్య శర్మ, వంగపండు రామ్మోహన్‌రావు, వనచర్ల ప్రసాద్, విజయలక్ష్మిలను సంఘ అధ్యక్షుడు కె.బాలకృష్ణ ఆధ్వర్యాన సన్మానించారు. ముస్తాఫా, అర్జునరావు, రామలక్ష్మి, కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు. అలాగే లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వంగపండు రామోహన్‌రావు ఆధ్వర్యాన సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా క్లబ్ సభ్యుడు వి.జగన్నాధరాజును సన్మానించారు. సెక్రటరీ చిన్నం జగదీష్, కోశాధికారి జీడిగుంట హరిబాబు, బాపయ్య శర్మ, మహేశ్వరరావు, రామకృష్ణ, పీవీ సూర్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్ల సామాజిక సేవ

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఏక్ తారీఖ్, ఏక్ గంటా, ఏకీ సాత్ కార్యక్రమంలో భాగంగా స్థానిక జెడ్పీ హైస్కూల్ ఎన్‌సీసీ క్యాడెట్ల ఆధ్వర్యాన ఆదివారం పాఠశాలలో స్వచ్ఛ భారత్, సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఎంఈఓ పీఎంకే జ్యోతి హాజరై స్వచ్ఛ భారత్ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఎన్‌సీసీ అధికారి కేవీ గణపతిరావు పర్యవేక్షించారు. దేశ నేతల విగ్రహాలు, పాఠశాల ఆవరణ, క్లీన్ అండ్ గ్రీన్‌లో టాయిలెట్స్ క్లీనింగ్ చేపట్టారు. చిత్రలేఖనంలో భాగంగా స్వచ్ఛతా భావాన్ని నిర్మించి ప్రదర్శించారు. పాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు.

గాంధీజీ ఆశయ సాధనకు సీఎం కృషి



కృష్ణాపురంలో రోడ్లను శుభ్రం చేస్తున్న జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు

తాడేపల్లిగూడెం రూరల్: జాతిపిత మహాత్మాగాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు సీఎం జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు అన్నారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని నీలాద్రిపురం పంచాయతీ కృష్ణాపురంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి, పరిసరాలను శుభ్రం చేశారు. వార్డు మెంబర్ ప్రేమ్‌కుమార్, పారిశుధ్య కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల హక్కుల కోసం పోరాడిన సుందరయ్య

తణుకు టౌన్: పేదల హక్కుల కోసం పోరాడిన యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య అని వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు చెప్పారు. ఆదివారం తణుకు రూరల్ మండలం వేల్పూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సుందరయ్య స్మారక స్థూపాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభకు జిల్లా సహాయ కార్యదర్శి బల్లచిన వీరభద్రరావు అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్, నాయకులు కామన మునిస్వామి, జక్కంశెట్టి సత్యనారాయణ, కౌరు పెద్దిరాజు, కె.సోమరాజు, ఎ.అజయకుమారి, జక్కంశెట్టి వెంకటలక్ష్మి, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు షేక్ వలీ, బి.చైతన్య ప్రసాద్, వి.వెంకటేశ్వరరావు, పి.పద్మ తదితరులు పాల్గొన్నారు.











మహిళల ఆర్థిక సాధికారతకు కృషి

మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్



వేల్పూరులో కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేస్తున్న మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్

తణుకు టౌన్: రాష్ట్ర వ్యాప్తంగా డ్వాక్రా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. ఆదివారం తణుకు రూరల్ మండలం వేల్పూరు గ్రామంలో డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా మార్ట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం నిర్మూలన, మహిళలకు ఉపాధి కల్పనలో మన రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. మహిళా మార్ట్ పద్ధతి కేరళ రాష్ట్రంలో మావళీ షాపుల నుంచి వచ్చినట్లు తెలిపారు. అక్కడ తెలుగు ఐఏఎస్ అధికారి తేజ ఆలోచనా విధానంతో ఏర్పడి కేవలం మహిళలే నిర్వహించే ఈ షాపులను మన రాష్ట్రంలో డ్వాక్రా మహిళల ద్వారా నిర్వహించేలా రూపొందించినట్లు తెలిపారు. అక్కడ గ్రామానికి ఒకటి, పట్టణాల్లో 4 లేక 5 షాపుల సివిల్ సప్లయిస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్కడ మహిళా మార్ట్‌ల ద్వారా కిరాణా, ఫ్యాన్సీ సామాన్లతో పాటు ఫ్యాన్‌లు, ఫ్రిడ్జ్‌లు వంటి ఎలక్ట్రికల్ వస్తువులను కూడా అమ్ముతున్నట్లు తెలిపారు. మన రాష్ట్రంలో ప్రతీ నియోజకవర్గంలో ఈ షాపులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో తణుకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మహిళా మార్ట్‌లు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. నరసాపురంలో ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ సంవత్సరానికి రూ.కోటి లాభం ఆర్జించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ మహిళలు మార్ట్‌ల ద్వారా అధికాదాయం పొందవచ్చన్నారు. డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ వేల్పూరులో ఏర్పాటు చేసిన మహిళా మార్ట్‌లో మండలంలోని 1,700 మంది డ్వాక్రా మహిళల భాగస్వామ్యం ఉందన్నారు. మొత్తం రూ.34 లక్షల 16వేల పెట్టుబడితో మార్ట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామంలో నూతనంగా మంజూరై 96 మందికి రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అలాగే తడి చెత్త, పొడి చెత్తను సేకరించేందుకు ఇంటికి రెండు చొప్పున డస్ట్ బిన్‌లను మహిళలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి అన్నపూర్ణదేవి, ఎంపీపీ రుద్ర ధనరాజు, డీపీఎం ఎం.శ్రీనివాసరావు, ఏపీఎం ఎ.రామకృష్ణ, ఎంపీడీవో కె.కిరణ్‌కుమార్, డీఈఈ పి.శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న పాల్గొన్నారు.






















శ్రీవెంకటరామలింగేశ్వరరైస్ & ఫ్లోర్‌మిల్ మే॥ప్రా॥ గుణ్ణం మోహన్‌రావు, అధ్యక్షులు, వేల్పూరు	శ్రీవెంకటసూర్యపద్మ బాయిల్డ్ & రా రైస్‌మిల్ మే॥ప్రా॥ గాజుల బులివుల్లారావు, కార్యదర్శి, పెనుగొండ	శ్రీవెంకట సుబ్రహ్మణ్యం ఇండస్ట్రీస్ ప్రొ॥ ఎస్.సుబ్రహ్మణ్యం ఎస.నాగబాబు, కోశాధికారి, పెనుగొండ	శ్రీవెంకటేశ్వర మోడరన్ బాయిల్డ్ & రా రైస్‌మిల్ కె.సత్యనారాయణ, కె.వెంకటసూర్యనారాయణ, ఉరదాళ్ళపాలెం	శ్రీవెంకటేశ్వర మోడరన్ రైస్‌మిల్ మే॥ప్రా॥ డి.వి.ఎస్.ప్రకాశరావు, ఇరగవరం
శ్రీరామభద్ర మోడరన్ రైస్‌మిల్ ప్రొ॥ పి.రామకృష్ణగోపాలరాజు, తేతలి	అలివేలు రైస్‌ప్రొడక్ట్స్ ప్రొ॥ ఆరిమిల్లి రామకృష్ణ(రాము), వేల్పూరు	శ్రీవిజయ నాగజ్యోతి రైస్‌మిల్ ప్రొ॥ కూనపరెడ్డి జయరాజు-నాగజ్యోతి, అత్తిలి	శ్రీరామలింగేశ్వర రైస్ & ఆయిల్‌మిల్ ప్రొ॥ బండా వెంకటకృష్ణారావు, వేల్పూరు	శ్రీవెంకట్రామ మోడరన్ రైస్‌మిల్లు ప్రొ॥ ఆరిమిల్లి అప్పారావు, ఇరగవరం
శ్రీవెంకట రమణ ఇండస్ట్రీస్ ప్రొ॥ బచ్చు హనుమంతరావు, వడలి	శ్రీగాయత్రి రైస్ ఇండస్ట్రీస్ మే॥ప్రా॥ టి.శ్రీనివాసు, పెనుగొండ	విష్ణు శ్రీఆగ్రో ఇండస్ట్రీస్ ప్రై.లి., నూకల వెంకట సత్యనారాయణ, ఆలమూరు	లక్ష్మి గణపతి ట్రేడర్స్ ప్రొ॥ వి.ఎస్.సుధాకర్‌రెడ్డి, మార్టేరు	శ్రీవిజయలక్ష్మి రైస్ ఇండస్ట్రీస్ డి.ప్రకాశ్, డి.జోషిబాబు, తేతలి
కె.వి.రెడ్డి & అదర్స్ Cont. శ్రీకామేశ్వరీ రైస్‌మిల్లు ప్రొ॥ కర్రి సుబ్బారెడ్డి	శ్రీఅన్నపూర్ణ రైస్‌మిల్లు మే॥ప్రా॥ ఎస్.ఆర్.ఎస్.నాగేంద్రబాబు, వేల్పూరు	లీలా మోహన్ ట్రేడర్స్ మేడపాటి శ్రీరవీన్‌రెడ్డి, ఆచంట	లక్ష్మి రైస్‌మిల్లు ప్రొ॥ పెనుమర్తి రంగబాబు, కొమరవరం	సత్యసాయి ఆగ్రో ఇండస్ట్రీస్ మే॥ప్రా॥ సిహెచ్.రామారావు, సిహెచ్.లక్ష్మణరావు, పండితవిల్లూరు
వెంకట లక్ష్మి రైస్‌మిల్లు ప్రొ॥ పిండి కృష్ణమూర్తి, ఇరగవరం	శ్రీధనలక్ష్మి రైస్‌మిల్లు రెడ్డి దుర్గారావు, వేల్పూరు	లక్ష్మీసాయి రైస్ ట్రేడర్స్ ప్రొ॥ ఎస్.వి.నాగబాబు	శ్రీవెంకట పద్మావతి మోడరన్ రైస్‌మిల్లు మే॥ప్రా॥ టి.వెంకటరత్నం, ఆచంట	విజయ ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రొ॥ పి.సత్యనారాయణరెడ్డి, అయితంపూడి
ఏలేటిపాడు సొసైటీ రైస్‌మిల్లు సీఈఓ: ఎస్.సుధాకరరెడ్డి, ఏలేటిపాడు	మహాలక్ష్మి శ్రీ ఎంటర్ ప్రైజస్ మే॥ప్రా॥ ఎస్.వెంకట శ్రీనివాసరావు, పి.సోమేశ్వరరావు, దువ్వ	మోహనరైస్ ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రొ॥ పుట్టా మహేంద్రబాబు (రమేష్), వేల్పూరు	దత్తసాయి ఫుడ్స్ మే॥ప్రా॥ టి.వై.స్వామి, పెనుగొండ	సాయిదుర్గ మోడరన్ రైస్‌మిల్లు మే॥ప్రా॥ కె.నవీన్‌కుమార్, అయితంపూడి
శ్రీవీర వెంకట కృష్ణా రైస్‌మిల్లు ప్రొ॥ సిహెచ్.వీరరాఘవులు, కావలిపురం	వెంకటసాయి గణేష్ రైస్‌మిల్లు మే॥ప్రా॥ డి.సత్యనారాయణ, బ్రాహ్మణచెరువు	మల్లిఖార్జున రైస్ ట్రేడర్స్ ప్రొ॥ కె.ఎస్.ఎస్.పి.రెడ్డి, పెనుగొండ	శ్రీలక్ష్మి వెంకటేశ్వర రైస్‌మిల్లు ప్రొ॥ సత్తి వెంకటరెడ్డి, వేల్పూరు	శ్రీశివపార్వతి ట్రేడర్స్ ప్రొ॥ టి.సత్యనారాయణరెడ్డి, జుత్తిగ
శ్రీవెంకట పద్మ రైస్‌మిల్లు ప్రొ॥ జి.వెంకటరావు, వేల్పూరు	శ్రీనరసింహ సోమేశ్వర రైస్‌మిల్లు ప్రొ॥ నాగళ్ళ ప్రసాదగుప్త, పెనుగొండ	అరుణాచల శివ ఇండస్ట్రీస్ ప్రొ॥ ఎస్.సూర్యప్రభాకరరావు, పెనుగొండ	శివశంకర ట్రేడర్స్ మే॥ప్రా॥ టి.శ్రీనివాసు, ఎస్.సత్యనారాయణరాజు, వెంకటాపురం	విజయ తేజ కార్పోరేషన్ ప్రొ॥ పి.చంద్రశేఖర్, వీరభద్రపురం
దుర్గా రైస్ ప్రొడక్ట్స్ ప్రొ॥ ఎస్.వి.వి.ఎస్.ఎస్.జి.నరశింహం, పెనుగొండ	శ్రీఅన్నపూర్ణ రైస్‌మిల్లు ప్రొ॥ యం.సత్యనారాయణ, అత్తిలి	నవ్యకృష్ణ ఇండస్ట్రీస్ ప్రొ॥ పి.పోతురాజు, పెనుగొండ	శ్రీవెంకటసాయి రైస్‌మిల్లు ప్రొ॥ డి.సూర్యనారాయణ, పేకేరు	యిందుకూరి వెంకట్రాజు Cont. శ్రీకళ్యాణ రామరైస్, ఫ్లోర్‌మిల్లు ప్రొ॥ ఐ.వెంకటరాజు, ఆలమూరు
వెంకటేశ్వర రైస్‌మిల్లు ప్రొ॥ ఓ.వెంకటకృష్ణారావు, కన్నయ కుముదవల్లి	శ్రీమీనాక్షి ఇండస్ట్రీస్ ప్రొ॥ జి.వి.ఎస్.ఆర్.భాస్కరరావు, అయినపర్రు	తణుకు తాలూకా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ స్టాఫ్		















ఎంఆర్ రాజుకు గాంధీ శాంతి పురస్కారం



ఎంఆర్ రాజుకు గాంధీ శాంతి పురస్కారం అందిస్తున్న సర్వోదయ మండలి సభ్యులు

కాళ్ల: గాంధీ జయంతిని పురస్కరించుకుని పెదఅమిరం గ్రామానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎంఆర్ రాజు 'గాంధీ శాంతి పురస్కారం- 2023'ని అందుకున్నారు. పెదఅమిరంలోని మహాత్మా గాంధీ మెమోరియల్ ట్రస్ట్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి సంస్థ ప్రతినిధి చర్ల మృదులకుమారి ఎంఆర్ రాజుకు పురస్కారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పలువురు మాట్లాడుతూ మహాత్మాగాంధీ స్ఫూర్తితో నాలుగు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంత ప్రజలకు విద్య, వైద్య సేవలు అందించారన్నారు. అనంతరం ఎంఆర్ రాజును పూలమాలలు దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. పురస్కార గ్రహీత ఎంఆర్ రాజు మాట్లాడుతూ గాంధీజీ సత్యం అహింస విధానాలే దేశ ఔన్నత్యానికి పునాదులన్నారు. పలువురు ఉత్తమ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందిచారు. సర్వోదయ మండలి ప్రధాన కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు, ఎంజీఎం ట్రస్ట్ ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

సాక్షి, భీమవరం: అంతర్జాతీయ వృద్ధుల సంక్షేమ దినోత్సవం సందర్భంగా తాడేరు రోడ్డులోని వృద్ధుల ఆశ్రమంలో ఆదివారం న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భీమవరం మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్యానల్ లాయర్లు ఎస్.సుధీర్, డి.రవికిరణ్ మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమైన తరువాత అనేక కుటుంబాల్లో పెద్దలను నిర్లక్ష్యం చేయడం వల్లనే వృద్ధాశ్రమాలు ఏర్పడ్డాయన్నారు. పెద్దలను నిర్లక్ష్యం చేయడం వల్లనే వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టాలు అమలులోనికి వచ్చాయన్నారు. సీనియర్ సిటిజన్స్ కేసులను త్వరితగతిన పరిష్కరించడానికి అన్ని ఆర్డీఓ కార్యాలయాల్లో ప్రత్యేక ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వృద్ధాప్యపు పెన్షన్ రాకుంటే న్యాయ సేవాధికార సంస్థ ద్వారా సలహా పొందవచ్చన్నారు. అనంతరం వృద్ధులకు రొట్టెలు పంపిణీ చేశారు. ఆశ్రమ నిర్వాహకుడు నారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

పాలకోడేరు: కుముదవల్లిలో సెయింట్ పాల్ లూథరన్ ప్యారిస్ చర్చి, నవశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ప్యారిస్ పాస్టర్ వి.లాభాను ఆదివారం ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో మొత్తం 50 జట్లు పాల్గొంటాయన్నారు. మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన జట్లకు వరుసగా రూ.25 వేలు, రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.8 వేలు అందజేస్తామన్నారు. తొలిరోజు కుముదవల్లి చినపేట, కుముదవల్లి పెదపేట జట్లు తలపడ్డాయి. కమిటీ మెంబర్లు యాల ఏలియా, గుమ్మళ్ల భూషణం, పి జీవరత్నం, పాము ఫ్రాంక్లిన్, వై.ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌కు సత్కారం

ఉండి: ఇటీవల గ్రూప్-1లో టాపర్‌గా నిలిచి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌గా పోస్టింగ్‌లో చేరిన జి.భానుశ్రీ లక్ష్మీ అన్నపూర్ణ ప్రత్యూషను శనివారం రాత్రి చినపుల్లేరులో సర్పంచ్ పెన్మత్స సావిత్రమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు పెన్మత్స రామరాజు ఘనంగా సత్కరించారు. ప్రత్యూష తండ్రి చినపుల్లేరులో ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారన్నారు. తొలుత బాణసంచా కాల్పుల నడుమ ప్రత్యూషకు గ్రామంలోకి స్వాగతం పలికారు. కట్రెడ్డి శ్రీను, అభిరుచి కాశీ, తోట హరిబాబు, సాగిరాజు నాగరాజు, పెన్మత్స రామలింగరాజు, పెన్మత్స రంగరాజు, పెన్మత్స ప్రసాదరాజు పాల్గొన్నారు.





















ముత్యాలమ్మ ఉత్సవ ఏర్పాట్లకు అంకురార్పణ

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని ముత్యాలంబాపురం శ్రీ ముత్యాలమ్మ దేవస్థానంలో దసరా ఉత్సవాలకు ఆదివారం అంకురార్పణ చేశారు. ధర్మకర్తల మండలి చైర్మన్ మాకా బాలాజీ రాట పాతి ఉత్సవ ఏర్పాట్లను ప్రారంభించారు. తొలుత గణపతి పూజ నిర్వహించారు. అనంతరం అమ్మవారి మట్టి విగ్రహ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి పి.హరేరాం ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ హరిబాబు, ముత్యాలంబాపురం, ఉప్పాకపాడు గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


పందిరి రాట పాతుతున్న దృశ్యం

ఎఫ్‌సీఐ ఆధ్వర్యాన స్వచ్ఛ భారత్

తాడేపల్లిగూడెం (టీఓసీ): ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం భారత ఆహార సంస్థ (ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) జిల్లా కార్యాలయం తాడేపల్లిగూడెం ఆధ్వర్యాన పట్టణంలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. స్థానిక భాగ్యలక్ష్మిపేట 19వ వార్డు పార్క్ పరిసరాల్లో చెత్తచెదారాన్ని తొలగించారు. ఎఫ్‌సీఐ మేనేజర్ జి.రంజిత్, పవన్ మణికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

హరిత భారత్ కోసం కలిసి నడుద్దాం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ సముదాయంలో ఆదివారం బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యాన స్వచ్ఛ భారత్ నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఈతకోట తాతాజీ, జిల్లా ఉపాధ్యక్షులు నరిశే సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సాధనలో భాగస్వాములు కావాలి

తాడేపల్లిగూడెం రూరల్: స్వచ్ఛ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జగన్నాథపురం సర్పంచ్ ఉండ్రాజవరపు చంద్రిక అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. సర్పంచ్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. అలాగే గ్రామంలోని మంచినీటి చెరువు, పరిసరాల్లో పిచ్చిమొక్కలను తొలగించారు. ఎంపీటీసీ సభ్యుడు నార్ని రవికాంత నాగేశ్వరరావు (నాగులు), ఈవో కె.శ్రీనివాసరెడ్డి, సచివాలయం-2 సెక్రటరీ జద్దు ఫణీంద్రకుమార్, నాయకులు తమ్మాబత్తుల సత్యనారాయణ, ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సర్వసభ్య సమావేశం

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని మోదుగ గుంట గ్రామంలో ఆదివారం భవన నిర్మాణ కార్మికుల సర్వసభ్య సమావేశం జరిగింది. ఇఫ్టూ జిల్లా సహాయ కార్యదర్శి మామిడి దాన వరప్రసాద్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌కు అనుగుణంగా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. సమావేశంలో కె.పోసేంద్రప్రసాద్, ఎ.రాంబాబు, పామర్తి జాన్, రేలంగి గంగరాజు, వెంకన్నబాబు, గుల్లపల్లి గంగాధర్, పోతుల శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో స్వచ్ఛ భారత్


శ్రమదానం చేస్తున్న ఆర్టీసీ సిబ్బంది

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఏపీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తాడేపల్లిగూడెం డిపో గ్యారేజీ, కాంప్లెక్స్‌లో డిపో మేనేజర్ యేలూరి సత్యనారాయణమూర్తి పర్యవేక్షణలో ఆదివారం గ్యారేజ్, ట్రాఫిక్ సిబ్బంది పరిసరాలను పరిశుభ్రం చేశారు. గడ్డి మొక్కలను తీసేసి, మొక్కలు నాటారు. అసిస్టెంట్ మేనేజర్ సుధారాణి, సూపర్‌వైజర్లు రమణ, చిట్టిబాబు పాల్గొన్నారు.

భారీ అన్నసమారాధన


అన్నసమారాధనను ప్రారంభిస్తున్న యువనేత కొట్టు విశాల్

తాడేపల్లిగూడెం (టీఓసీ): శ్రీ వరసిద్ధి వినాయక చవితి మహోత్సవాల ముగింపును పురస్కరించుకుని ఆదివారం స్థానిక ఈలి ఆంజనేయులు వీకర్స్ కాలనీ, నాల్గో వార్డు అమ్మ కల్యాణ మండపం వద్ద ఆది గణపతి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యాన భారీ అన్నసమారాధన జరిగింది. యువనేత కొట్టు విశాల్ హాజరై భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. సర్కిల్ అధ్యక్షుడు బోలెం రమణ, టీఎల్ఎఫ్ అధ్యక్షురాలు రామలక్ష్మి, అయితం శివ, పద్మావతి, మధు, లీల, నాగమణి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

తాడేపల్లిగూడెం (టీఓసీ): చిన్నారులకు తాడేపల్లిగూడెం డైమండ్స్ క్లబ్ సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని క్లబ్ సభ్యురాలు డాక్టర్ కేతకమల అన్నారు. స్థానిక లార్డ్స్ ఆఫ్ లైఫ్ చిల్డ్రన్ హోమ్‌లో స్మైల్ డెంటల్స్ డైరెక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యాన సేవా కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. రైస్ బ్యాగ్‌లు, ఆయిల్ టిన్స్, నిత్యావసర సరుకులు అందజేశారు. కె.వెంకటేశ్వరరావు, యర్రా ఆంజనేయస్వామి, మాధురి తదితరులు పాల్గొన్నారు.